## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న కలెక్టర్ దంపతులు

**కొమురవెల్లి, జూన్ 21, ప్రభాతవార్త :** రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం గణపతి పూజ, స్వస్తి వాచనం, రుద్రహోమం, అష్టోత్తర శత కళాషాభిషేకం, అన్నపూజ సహస్ర, బిల్వార్చన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ సతీసమేతంగా పాల్గొని స్వామి వారిని దర్శించుకునిపూజలు చేశారు. కలెక్టర్‌కు పాలక మండలి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. కలెక్టర్ దంపతులు స్వామి వారికి రుద్రహోమం, విశేష అభిషేక అర్చనలు నిర్వ హించారు. ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి, ప్రధాన అర్చకులు సహాయ కార్య నిర్వాహణాధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

## ప్రతిభ కనబరిచిన విద్యార్థికి మంత్రి సన్మానం



విద్యార్థి కిరణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న మంత్రి హరీష్‌రావు

**అల్లాదుర్గం, జూన్21 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం మండలం గడిపెద్దాపూర్ విద్యార్థి 10వ తరగతిలో అత్యున్నత ఉత్తీర్ణత సాధించిన చిన్నగోరి కిరణ్‌కుమార్‌ను రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు సన్మా నించారు. సిద్ధిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం గొల్లపల్లి మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న కిరణ్‌కుమార్ ఇటీవల నిర్వహించిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించడం ఎంతో గర్వించదగ్గ విషయమని భావించి సిద్ధిపేట పోలీస్ కన్వెన్షన్ హాల్‌లో విద్యార్థికి మంత్రి హరీష్‌రావు సన్మానించి ల్యాప్‌టాప్‌ను బహుమతిగా అందజేశారు. ఇంతటి ప్రతిభను కనబరిచినందుకు విద్యార్థి తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.



కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న ఆనంద్‌కుమార్

## రాష్ట్రస్థాయి టీఎల్ఎం మేళాకు ఉపాధ్యాయుడు ఎంపిక

**పెద్దశంకరంపేట, జూన్21 ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గణిత విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పెద్దశంకరంపేట మండల పరిధిలోని బద్దారం ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న నందయ్యగారి ఆనంద్‌కుమార్ చేపట్టిన ఎగ్జిబిట్ (బోధనాభ్యస సామాగ్రి) రాష్ట్రస్థాయి టీఎల్ఎం మేళాకు ఎంపికైంది. విద్యా దినోత్సవం పురస్కరించుకొని మెదక్ పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళాలో ఆనంద్ కుమార్ ఎగ్జిబిట్ మొదటి బహుమతి సాధించడంతో మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర స్థాయి టీఎల్ఎం మేళా గణిత విభాగంలో ఎంపిక కావడంతో ఆనంద్ కుమార్‌ను పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందించారు.

## ప్రొ.జయశంకర్ సార్ సేవలు మరువలేనివి

### ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, జూన్21 ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ప్రొ.జయశంకర్ సార్ చిత్రపటానికి ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ రమేష్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాలను, కష్టాలను, తెలంగాణ రాష్ట్ర అవసరాన్ని ప్రజలకు వివరిస్తూ ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారన్నారు. సార్ ఆశించినట్లే స్వరాష్ట్ర పాలనలో, సకల జనుల సంక్షేమానికి పాటుపడుతూ దేశానికే తలమానికంగా ఆదర్శంగా నేడు తెలంగాణ నిలిచిందన్నారు. తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలకుల వల్ల అణగారిపోయి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని వారి విముక్తి కోసం తెలంగాణ ఉద్యమకర్త కేసీఆర్‌తో వెన్నంటి ఉండి తెలంగాణ ప్రాంతంలో మన నీళ్లు, మన నిధులు, మన ఉద్యోగాలు కావాలని కోరుకునే వ్యక్తుల్లో మొదటి వ్యక్తి జయశంకర్ సార్ అన్నారు. వారి అకాల మరణం తెలంగాణ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్ జయరాజ్, నిజాంపేట ఎంపీపీ సిద్ధిరాములు, నిజాంపేట, శంకరంపేట (ఆర్), పాపన్నపేట పార్టీ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, పట్లోరి రాజు, విష్ణువర్ధన్‌రెడ్డి, చల్మేడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, నాయకులు రాగి అశోక్, లింగారెడ్డి, వెంకటేశం, గంజి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో వరి పంటను సాగుచేసుకోవడానికి రంగనాయకసాగర్ ద్వారా సాగునీరు అందిస్తున్నాం : మంత్రి తన్నీరు హరీష్‌రావు



రంగనాయకసాగర్ వద్ద గోదావరి జలాలకు పూజలు చేస్తున్న మంత్రి తదితరులు

**చిన్నకోడూరు, జూల్ 21, ప్రభాతవార్త:** రైతులు రెండో వరి పంటను సాగుచేసుకోవడానికి రంగనాయక సాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించడం జరుగుతుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. రాష్ట్రంలో బీడు పడ్డ భూములు సస్యశ్యామలం చేయడం జరుగుతుందన్నారు. మండల పరిధిలోని చంద్లాపూర్ గ్రామ శివారులోని సీఎం కెసిఆర్ కెసిఆర్ అదేశాల మేరకు కాళేశ్వరం నుంచి రంగనాయక సాగర్‌లోకి గోదావరి జలాలను విడుదల చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గోదావరి జలాలకు మంత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి నాట్లు వేసుకునే ఉద్దేశంతో నీరు విడుదల చేసినట్లు తెలిపారు. రైతులు రెండు పంటలు పండించుకోవాలన్నారు. జడ్పీ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపిలు కూర మాణిక్యరెడ్డి, బాలకృష్ణ యాదవ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## మల్లన్న ఆలయానికి రూ.1లక్ష 20 వేల ఆదాయం

**కొమురవెల్లి, జూన్ 21, ప్రభాతవార్త :** కొమురవెల్లి మల్లన్న అలయంలో 11 అ ంశాలకు ఈనెల 23న నిర్వహించే వేలం పాటలకు 60 షెడ్యూల్స్ రాగా రూ.1లక్ష 20 వేల అదాయం వచ్చినట్లు అలయ అధికారులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున స్వామి అలయంలో జూలై 10.2022 నుంచి జూలై 09.2023 వరకు ఒక సంవత్సర కాల పరిమితితో ఈనెల 23న నిర్వహించే టెండర్ కం బహిరంగ వేలమునకు వచ్చిన షెడ్యూల్స్ వివరాలు ఇలా ఉన్నాయి. తలనీలలు ప్రొగు చేసుకోనే హక్కును 07 షెడ్యూల్స్, ఎల్లమ్మ అలయం వద్ద ఒడిబియ్యం, కొబ్బరి ముక్కలు పొగు చేసుకోనే హక్కును 03 వస్త్రములు, నిర్వహణకు 60 షెడ్యూల్స్ తో ఒక్కొక్క షెడ్యూలుకు రూ. 2 వేలు చెల్లించడంతో రూ.1 లక్ష 14 వేల అదాయం వచ్చినట్లు తెలిపారు. అలయం ముందు కొబ్బరి కాయలు విక్రయించే హక్కుకు టెండర్‌కు ప్రస్తుతం నిలిపివేస్తున్నామని అలయ అధికారులు తెలిపారు.

# కొల్లూరుకు సిఎం కెసిఆర్ డబుల్‌బడ్‌రూమ్ గిఫ్ట్

### నేడు ప్రారంభించనున్న సిఎం

### ఏర్పాట్లును పర్యవేక్షించిన మంత్రి హరీష్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సంగారెడ్డి బ్యూరో జూన్ 21,ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ పటాన్‌చెరులో గరువారం శంకుస్థాపన చేయనున్న సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఏర్పాట్లను రాష్ట్ర ఆర్థిక మంత్రి హరీష్‌రావు బుధవారం జిల్లా కలెక్టర్ ఎ.శరత్, జిల్లా ఎస్పీ రమణకుమార్ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. కొల్లూరులో నిర్మించిన ఇండ్ల సముదాయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభిస్తారని అన్నారు. ఈ సముదాయం ఆసియాలోనే అతిపెద్దదని అన్నారు.124 ఎకరాలలో డబుల్‌బెడ్ రూమ్‌ల ఇండ్ల సముదయాన్ని నిర్మించడం జరిగిందని అన్నారు. 183 కోట్లతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి నిర్మాణం పనులకు సిఎం శుంకుస్థాపన చేస్తారని అన్నారు. సంగారెడ్డి జిల్లాకు మెడికల్ కాలేజి మంజూరు చేయడంవల్ల ఈప్రాంత కార్మికులకు ఉచిత వైద్యం అందుబాటులోకి రానుందని అన్నారు. పటాన్‌చెరులో లక్ష మందితో బహిరంగా సభకు ఏర్పాట్లు చేయాలని సిఎం అనుకున్నారని, కాని ఎండల తీవ్రత దృష్ట్యా బహిరంగంగా సభ ఏర్పాటు చేయడంలేదని అన్నారు. కొల్లూరులో డబుల్‌బెడ్ రూమ్‌లను ప్రారంభించి ఆరుమంది లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారని మంత్రి వివరించారు.అనంతరం నాగులపల్లిలో రైల్వేకోచ్ పరిశ్రమను ప్రారంభిస్తారని అన్నారు.గతంలో రెండు రోజుల పవర్ హాలీడేతో కార్మికులు, పరిశ్రమల యాజమాన్యాలు చాల ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తుచేశారు. ప్రస్తుతం ఆ పరిస్థితులులేవని అన్నారు.కాంగ్రెస్ నాయకులకు పదవులు తప్ప మరేమి అవసరంలేదని విమర్శించారు. అభివృద్ధిని చూసి సంతోషించాల్సిందిపోయి, నిరసనలను చేయడం సరికాదని అన్నారు. అబివృద్ధి చరిత్ర మా దైతే, అవరోధం చరిత్ర కాంగ్రెస్‌దని అన్నారు.దేశానికి తెలం గాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.రాజీనామాలు చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని, రాజీ చరిత్ర కాంగ్రెస్‌పార్టీదని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రాలలో తెలంగాణలో అమలవుతున్నటువంటి సంక్షేమ పథకాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం తాగునీరు పుష్కలంగా అందుతున్నాయని, 9 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తు చేశారు. తెలంగాణ అవతరణ దినోత్సం రోజున నిరసనలు దేనికి సంకేతమని ప్రశ్నించారు.నిరసనలతో ప్రజలకు దూరమై తరు తప్ప కాంగ్రెస్‌కు ఒరిగేదేవిలేదని మంత్రి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో ప్రజలు సంతోషంగా పాల్గొంటున్నారని, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతుందని అన్నారు. ప్రజలు తగిన సమయంలో కాంగ్రెస్‌పార్టీకి బుద్ధిచెబుతారని మంత్రి హరీష్‌రావు అన్నారు. సమావేశంలో రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింత ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.




ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్లు

# యోగ జీవన విధానంలో భాగం కావాలి



యోగా చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** యోగను ప్రతి ఒక్కరూ జీవనవిధానంగా మార్చుకోవాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్రికెట్ స్టేడియంలో బుధవారం 9వ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొని యోగ చేసి మాట్లాడారు. యోగ నిత్య జీవితంలో భాగం అయిందని ప్రజలందరూ చిన్న, పెద్ద వయసుతో సంబంధం లేకుండా యోగ అలవర్చుకోవాల న్నారు. యోగ సాధన చేయడం వలన రోగాల బారిన పడ కుండా దీర్ఘాయుష్షు లభిస్తుందన్నారు. అన్నింటికీ పరిష్కారం యోగా ఒక్కటేననానరు. యోగా అనేది ఒక్క శరీరానికే కాదు మనసుకు కూడ అరోగ్యం ఇస్తుందన్నారు. ప్రపం దేశాలు భారతదేశం నుంచి యోగా నేర్చుకుని అరోగ్యాన్ని పొందుతున్నారని తెలిపారు. అన్ని అసుపత్రుల్లో గర్బిణీలకు వారికి అనువైన యోగాసనలు నేర్పిస్తున్నామన్నారు. గ్రీన్ కవర్ పెంపకంలో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలోని నిలిచిందాన్నరు. యోగ అన్ని రకాల వ్యాధులకు చెక్ పెడు తుందన్నారు. ఖర్చు లేని పని యోగ సాధన అన్నారు. మెడికల్ కాలేజీలో యోగాను ఒక భాగంగా చేశామన్నారు. ప్రతి లీడర్ తమ తమ గల్లీలో యోగ చేపించాలన్నారు. అందరం కలిసి అరోగ్య సిద్దిపేటను సాధించుకుందమన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ, బిఆర్ఎస్ నాయకులు కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, రాజనర్సు, రాధాకృష్ణశర్మ, యోగా నిర్వా హకులు తోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### యోగ అన్ని రకాల వ్యాధులకు చెక్

### మంత్రి తన్నీరు హరీష్‌రావు

### యోగాతో ప్రతి ఒక్కరు ఆరోగ్యం

**దుబ్బాక, జూన్ 21, ప్రభాతవార్త :** నేటి కాలంలో ఎవరికెప్పుడు ఏ ఆపద వస్తుందో తెలియదిని, ఎన్ని ఒత్తిడిలున్నా సరే మనకోసం ప్రతి రోజు ఓ అరగంట సమయాన్ని కేటాయించి యోగా చేసి ఆరోగ్యంగా ఉండాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునంధన్ రావు తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సం సందర్బంగా బుధవారం దుబ్బాక మండల పరిధిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రఘునంధన్ రావుతో పాటుగా బిజెపి నాయకులు యోగా ఆసనాలను చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సంస్కృతిలో భాగమైన యోగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలు ఆచరిస్తున్నాయన్నారు. ఇంతటి ప్రయోజనం ఉన్న యోగాను చేయడానికి మనం బద్దకిస్తున్నామని, ఇక నుంచైన బద్ధకాన్ని వీడి ప్రతి రోజు అర గంట మన ఆరోగ్యం యోగా చేదమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి అంబాటి బాలేష్ గౌడ్, సీనియర్ నాయకులు కిష్టంగారి సుబాష్ రెడ్డి, ఎస్ ఎన్ చారి, దయాకర్, గురూజీ, పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**హుస్నాబాద్,జూన్21,ప్రభాతవార్త :** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం అని..ప్రతీ ఒక్కరి జీవితంలో యోగా ఒక భాగం కావాలని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అన్నారు.బుధవారం రోజున అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టపై రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం, యోగా దినోత్సవం నిర్వహించగా ఈ కార్యక్రమానకి విద్యార్థులు,మహిళలు,ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే సతీష్‌కుమార్ అందరితో కలసి యోగా ఆసనాలు వేశారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మూట్లాడుతూ యోగాతో మానసిక,శరీరక ఆరోగ్యాన్ని పొందవచ్చునిదీనికి వయస్సుతో పని లేదన్నారు.ప్రపంచానికి యోగాను పరిచయం చేసింది మన భారతదేశమేనని, సగర్వంగా,మన దేశ వారసత్వ సంపదను భావి తరాలకు అందించాలని భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.ఈ యోగా దినోత్సవాన్ని హుస్నాబాద్‌లో ప్రతీ సంవత్సరం నిర్వహించుకుందామని అందులో ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న,వైస్ చైర్మెన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు,ఎఎంసి చైర్మెన్ ఎడబోయిన రజినితిరుపతిరెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



యోగాను నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రఘునంధన్ రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే సతీష్‌కుమార్

### ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అత్యాత్మిక దినోత్సవం సందర్బంగా పట్టణంలోని ఎల్లమ్మ తల్లి ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### హోతి(కె) బాలికల గురుకుల పాఠశాలలో..

**జహీరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని బుధవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని ఆదర్శవిద్యాలయంలో పతంజలి యోగ పీఠ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో యోగ ఆసనాలు వేశారు. పట్టణంలోని ఆయా పాఠశాలల్లో, మందిరాల్లో, పార్కుల్లో ప్రజలు ఆసనాలు వేసి యోగ దినోత్సవాన్ని సంబరంగా జరుపుకున్నారు. హోతి(కె) గ్రామంలోని బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినలు యోగ ఆసనాలను వివిధ రూపాల్లో ప్రదర్శించారు.



యోగ నిర్వహిస్తున్న విద్యార్థినుల దృశ్యం



నాళ్లవాగును నీటితో నింపుటకు సర్వేను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

## నాళ్లవాగు నింపే సర్వేను పరిశీలించిన ఎమ్మెల్యే

**నాగల్‌గిద్ద, జూన్ 21, ప్రభాతవార్త:** మండలంలోని కారాముంగా వద్ద గల మంజీరా నది నుంచి మండలంలోని కరస్ గుత్తి వరకు మోటార్ల సహాయంతో ఫమింగ్ చేసి నాళ్లవాగు చెరువును నింపేందుకు నిర్వహిస్తున్న సమగ్ర సర్వే రూపొందించేందుకు నిర్వహించిన సర్వేను నారాయణఖేడ్ శాసన సభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ సర్వే కొరకు 9లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. సర్వే అనంతరం నిర్మాణానికి అన్ని అనుకూలంగా ఉంటే నిర్మాణానికి 90లక్షల నుంచి 1కోటి 20 లక్షల రూపాయలను మంజూరు చేసే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రాజప్ర తినిధులు, నాయకులు, రైతులు, ఇరిగేషన్ అధికారులు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబ సభ్యులను పరామర్శించిన సురేష్‌శెట్కార్



కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న దృశ్యం

**మనూర్, జూన్ 21, ప్రభాతవార్త:** మండలంలోని రాణాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు రవి గౌడ్ రెండు రోజుల క్రితం ఆకస్మికంగా తిరిగిరాని లోకాలకు చేరిపోయాడు. రవిగౌడ్ అనంత లోకాలకు చేరిపోయిన విషయం తెలుసుకున్న జహీరాబాద్ మాజీ ఎంపి, టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు సురేష్‌కుమార్ శెట్కార్ బుధవారం రవిగౌడ్ నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవిగౌడ్ చిత్రపటానికి నివాళులు అర్పించి కుటంబ సభ్యులకు సానుబూతి ప్రకటించి పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కార్యక్రమంలో పిసిసి సభ్యులు శంకరయ్యస్వామి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాఘవచారి, నాయకులు బోరంచ మాజీ సర్పంచ్ బైండ్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

### అవార్డు గ్రహిత ప్రధానోపాధ్యాయురాలికి సన్మానం

**న్యాల్‌కల్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మంగళవాఆరం నిర్వహించిన విద్య దినోత్సవంలో భాగంగా మండలంలోని మల్గి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాదియాను జిల్లా స్థాయి అవార్డును జిల్లా అధికారులు అందించారు. గ్రామంలోని పాఠశాల ప్రధానోపాధ్యయురాలు సాదియాను బుధవారం గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు జెట్ గొండ మారుతి యాదవ్ పాఠశాలలో శాలువాతో సన్మానించి నోటిని తీపి చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు శ్రీపతి, వార్డు సభ్యులు విఠల్, బాలాజీ, బిఆర్ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు మాణిక్, గ్రామస్థులు మొగులప్ప, యువజన నాయకులు ముస్తఫా, శ్రీకాంత్, ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రధానోపాధ్యాయురాలని సన్మానిస్తున్న సర్పంచ్ దృశ్యం

# శతాబ్దపు ఆలయాలను దశాబ్ద కాలంలోనే గొప్ప వైభవం

### సిద్దిపేట ఆధ్యాత్మికతకు ఒడిసి పట్టిన గడ్డ

### మంత్రి తన్నీరు హరీష్‌రావు



వెంకటేశ్వర అలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** శతాబ్దపు అలయాలను దశాబ్ద కాలంలోనే గొప్ప వైభవాన్ని తీసుకవచ్చామని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం తెలంగాణ అవిర్బావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అధ్యాత్మిక ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయన మాట్లాడుతూ సమైక్య పాలనలో ఏ గుళ్లు చూసిన పురాతన ప్రాచీన అలయాలు..శిథిలావస్థకు చేరుకుని ఉండేవన్నారు. కానీ నేడు అలయాలకు పూర్వ వైభవం, అధ్యాత్మిక వైభోగం వెల్లివిరుస్తుందన్నారు. అలయాల వైభవానికి నాటి యాదగిరి గుట్ట నే నేటీ యాదాద్రి అన్నారు. తెలంగాణ చారిత్రక ప్రతిపత్తికి, అధ్యాత్మిక ఔన్నత్యానికి పూర్వ వైభవం తేవడం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. కొండగట్టు అంజన్న అలయ అభివృద్ధికి ప్రభుత్వం రూ.600 కోట్లు మంజూరు చేసిందన్నారు. సిద్దిపేట అధ్యాత్మికతకు ఒడిసి పట్టిన గడ్డ న్నారు. ఎంతో మంది పీఠాధిపతులు, స్వాములు పాదా ప్రక్షలన చేసిన పుణ్యభూమి సిద్దిపేట అన్నారు. తెలంగాణ సంస్కృత్కిఇ అద్దం పట్టే గొప్ప జాతర కొమురవెల్లి జాతర అన్నారు. సిద్దిపేటలో 40 కోట్లతో దేవాలయాల అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయలను అభివృద్ధి చేసుకోవడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. జిల్లాలో ధూప దీప నైవేద్య పథకానికి ఎంపికైనా 171 దేవాలయాల అర్చకులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా అర్చకులు మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపి ప్రభాకర్‌రెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ రోజా శర్మ, బిఆర్ఎస్ నాయకులు కొండం సంపత్‌రెడ్డి, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

### సిద్దివినాయక ఆలయంలో ..

**న్యాల్‌కల్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ సిద్దివినాయక ఆలయంలో ఆద్యాత్మిక దినోత్సవ్నా పురస్కరించుకుని అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మోహ న్‌రావు, ప్రకాశ్, వినోద్, వెంకటేశ్వర్ జ్యోషిలు వేద మం త్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు అం జమ్మ, జడ్పీటిసి సభ్యులు బోడ స్వప్న భాస్కర్, రేజింతల్ సర్పంచ్ కుత్బోద్దిన్, డిఎల్‌పిలో రాఘవులు, ఎంపిడిఓ వెంకట్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి పాల్గొన్నారు.

## టిపిసిసి అధికార ప్రతినిధిగా మ్యాడం బాలకృష్ణ

**-ఉత్తర్వులు జారీ చేసిన అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి**

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 21ప్రభాతవార్త:** టిపిసిసి అధికార ప్రతినిధిగా మ్యాడం బాలకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు తెలంగాణ పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన మ్యాడం బాలకృష్ణ కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారు.ఆయన పార్టీలో పీసీసీ ప్రతినిధిగా ప్రస్తుతం కొనసాగుతున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఒక్కొక్కరిని పీసీసీ అధికారప్రతినిధిగా నియమించారు.మెదక్‌జిల్లా నుండి మ్యాడం బాలకృష్ణకు అవకాశం కల్పించారు.

**పార్టీ గెలుపునకు కృషి చేస్తా : బాలకృష్ణ**

తెలంగాణలో కాంగ్రెస్ అనుకూల పవనాలు వీస్తున్నాయని, మెదక్ జిల్లాలోని అన్నిస్థానాల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు కృషిచేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ ప్రకటించారు. తనను ఈ పదవికి ఎంపిక చేసిన పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, సీఎల్పీనేత భట్టి విక్రమార్క, ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ దామోదర రాజనర్సింహా, కార్యనిర్వాహక అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, జగ్గారెడ్డి, అంజన్ కుమార్ యాదవ్, పార్లీమెంటరీ ఇంచార్జి జగదీష్, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి భూపతిరెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## దశాబ్ధి దగా నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి**

**మెదక్ మున్సిపాలిటీ, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ నిధులు వెచ్చిస్తూ పార్టీ ప్రచార కార్యక్రమాలు చేపడుతుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ఈ దహణ కాండకు నిరసనగా టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇంచార్జి మాణిక్యరావు ఠాక్రేల పిలుపు మేరకు ఈ నెల 22న ఉదయం 10.30 గంటలకు మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను దగ్ధం చేసి, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ నిరసన తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేద్దామన్నారు.

## రామాయంపేట సిఐగా లక్ష్మీబాబుగౌడ్ బాధ్యతల స్వీకరణ

**రామాయంపేట, జూన్ 21, ప్రభాతవార్త :** రామాయంపేట సిఐ చంద్రశేఖర్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో కరీంనగర్ టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐగా విధులు నిర్వహిస్తున్న టి.లక్ష్మీబాబుగౌడ్ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇంతవరకు సిఐగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్‌రెడ్డిని ప్రభుత్వం హైదరాబాద్ హెడ్‌క్వార్టర్స్‌కు బదిలీ చేసింది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా సీఐ బదిలీ అయినట్లు సమాచారం. బుధవారం ఉదయం కొత్త సీఐ లక్ష్మీబాబుగౌడ్ బాధ్యతలు చేపట్టారు.

## ప్రొ. జయశంకర్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే



జయశంకర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తు న్న దృశ్యం

**టేక్మాల్, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ అన్నారు. ఈ సందర్భంగా చౌరస్తాలోని జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. 2 నిమిషాల పాటు మౌనం పాటించారు. తెలంగాణ సాధనకు విద్యార్థి దశ నుండి పాల్గొన్ని అందరికి ఆదర్శంగా నిలిచారన్నారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల్లోనభాగంగా ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా రామేశ్వరాలయంలో పూజలు నిర్వహించారు. ఇందులో మండల పార్టీ అధ్యక్షులు వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్,ఎంపిపి అధ్యక్షులు స్వప్నరవి, టేక్మాల్ సర్పంచ్ సుప్రజ భాస్కర్, మండల నాయకులు సిద్దయ్య. సలీం, సలోద్దిన్, కిషన్, సాయిలు, మల్లేశం, బసంత్‌రావు, అశోక్, శ్రీధర్‌రెడ్డి లతో పాటు తదితరులున్నారు.

## ప్రొ. జయశంకర్ సార్‌కు ఘన నివాళి

**నర్సాపూర్, జూన్ 20, ప్రభాతవార్త:** పట్టణంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణా దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కమ్మరి కృపాచారి, పట్టణ అధ్యక్షుడు వడ్ల నరేందర్‌చారి కార్యవర్గ సభ్యులు సదానంద్‌చారి, కాళిదాస్‌చారి, ఆంజనేయులుచారి, ప్రవీణ్‌చారి, శ్రీరాములుచారి, అనిల్‌చారి, నర్సింహాచారి, ప్రకాష్‌చారి, అంజయ్యచారి, లింగంచారి, దవరథచారి పాల్గొన్నారు.



జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

# దేవాలయాలకు ప్రభుత్వం పెద్దపీట : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**పాపన్నపేట/మెదక్‌అర్బన్ జూన్ 21, ప్రభాతవార్త:** రాష్ట్రంలో దేవాలయాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవానిమాత ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు, సాంస్కృతిక కార్యక్రమలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, జిల్లాకలెక్టర్ రాజర్షీషాలు హాజరై ఆలయంలో అమ్మవారికి వేదపండితులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ఆలయాలను పట్టించుకున్న పాపానపోలేదని, ప్రత్యేక తెలంగాణ ఏర్పాడ్డాక సిఎం కేసిఆర్ ప్రత్యేక కృషితో ఆలయాల్లో నిత్యపూజలు కొనసాగుతున్నాయన్నారు. యాదగిరి ఆయలానికి రూ. 1200 కోట్లు కేటాయించి అభివృద్ధిపర్చిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఏడుపాయల ఉత్సవాలకు ప్రతి సంవత్సరం ప్రభుత్వం 1కోటి రూపాయలు కేటాయిస్తూ ఘనంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నట్లు, ఆలయ పరిసరాల్లో పలు అభివృద్ధి నిర్మాణాలు జరగడంతో ఆలయానికి భక్తుల తాకిడి పెరిగిందని, ఫలితంగా గతంలో ఆలయ వార్షిక ఆదాయం (భక్తులు సమర్పించుకునే కానుకలు) కోటి 60లక్షల వరకు ఉండగా నేడు 6 కోట్లకు పెరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయం వరకు పోతంశెట్టిపల్లి నుంచి సిసి రోడ్డును నిర్మించామని, కాటేజీలు, దుకాణ సముదాయాలు పెంచామన్నారు. తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు.మెదక్ నియోజకవర్గంలోని ఆయా ఆలయాల పూజారులకు 49 మందికి దూపదీప నైవేద్య పథకంలో పత్రాలను అందచేశారు. పూజారులకు నెలకు రూ. 6 వేలు అందచేయనున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ రాజర్షీషా మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో 9 సంవత్సరాలలో సాధించిన ప్రగతిని వివరిస్తూ రానున్న రోజుల్లో ప్రణాళిక బద్దంగా అభివృద్ధి చేసుకుందామన్నారు. ఆలయాలకు పునర్ వైభవం తెచ్చేందుకు దూప దీప నైవేద్య పథకంలో జిల్లాలో 93 ఆలయాలను గుర్తించినట్లు, మెదక్ నియోజకవర్గంలోని 49 ఆలయాలకు మంజూరు ఉత్తర్వులు అందచేశామన్నారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం, పర్యావరణాన్ని పరిరక్షిద్దాం కరపత్రాన్ని ఆవిష్కరించారు. దేవాదాయ శాఖలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి, అర్చకులకు మెమోంటోలు అందించి సత్కరించారు. అంతకు ముందు భరత నాట్యంతో చిన్నారులు సభికులను అలరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరెడ్డి, మండల సర్పంచ్‌లు ఫోరం అధ్యక్షులు జగన్, మండలి చైర్మన్ బాలగౌడ్, మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, పాపన్నపేట మార్కెట్‌కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఆర్‌డిఓ సాయిరాం, మాజీ ధర్మకర్తలు చక్రపాణి, భూషణం, మనోహర్, మోహన్‌రావు, వెంకటేశం, పెంటయ్య, సాయిలు, శ్రీనివాస్‌రావు, నాయకులు దుర్గయ్య, సాయిరెడ్డి, వెంకటేశం, ఇఓ సార శ్రీనివాస్, అర్చకులు పాల్గొన్నారు.



శివాలయంలో పూజలు చేస్తున్న మదన్‌రెడ్డి, సునీతారెడ్డి

## బిఆర్ఎస్ పార్టీ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తుంది

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి**

**నర్సాపూర్, జూన్ 21ప్రభాతవార్త:** దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం అధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం పీర్లగుట్టపై వెలిసిన దర్గాలో మత పెద్దలతో కలిసి వారు ప్రార్థనలుచేశారు. అలాగే సిఎస్ఐ చర్చిలో ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ సందర్బంగా వారిని ఆశీర్వదించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో సిఎం కెసిఆర్ నేతృత్వంలో అన్ని మతాలను గౌరవించి సమానంగా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్,ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి,ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షులు బిక్షపతి, కౌన్సిలర్ రాంచందర్, నాయకులు నాగేశ్, ఆంజనేయులుగౌడ్, శివాలయం పూజారి వీరప్ప గురూజి, పురోహితులు హరిప్రసాద్‌శర్మ, హరిచరణ్‌శర్మ నాయకులు నాగేశ్ పాల్గొన్నారు.

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం



కొండపోచమ్మ ఆలయం వద్ద చిందు కళాకారుల నృత్య ప్రదర్శన

**జగదేవ్‌పూర్, జూన్ 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని తీగుల్‌నర్సాపూర్ సమీపంలో వెలసిన శ్రీ కొండపోచమ్మ అమ్మవారి ఆలయం వద్ద బుధవారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆలయ ఈఓ మోహన్‌రెడ్డి, ఆలయ చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆధ్మాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అమ్మవారికి పూజలు నిర్వహించి ఆలయ ప్రాంగణంలోని దేవతా మూర్తులకు అభిషేకాలు, ముఖ్యమంత్రి కెసిఆర్ పేరుపై అర్చనలు నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు అభివృద్ధి కోసం విశేష హోమాలను వేద పండితులచే నిర్వహించారు. ఇందులో భాగంగా నిర్వహించిన చిందు కళాకారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గర్నెపల్లి రజిత రమేష్, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, కనకయ్య, ఆలయ మాజీ చైర్మన్ లక్ష్మినర్సింహ్మారెడ్డి, ఆలయ డైరెక్టర్ కుమ్మరి కనకయ్య, స్థానిక ఉపసర్పంచ్ సురేందర్‌రెడ్డి, ఆలయ సిబ్బంది సుధాకర్, చందు, హరిబాబు, పూజారులు తిరుపతి, లక్ష్మణ్, ఐలయ్య, గోవర్ధన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగాసనాలు వేయాలి

**నర్సాపూర్ కోర్టు న్యాయమూర్తి,జూనియర్ సివిల్ జడ్జి అనిత**



యోగాసనాలు వేస్తున్న అనిత తదితరులు

**నర్సాపూర్, జూన్ 21,ప్రభాతవార్త:** ప్రతిఒక్కరూ యోగాసనాలను వేయాలని న్యాయమూర్తి, జూనియర్ సివిల్ జడ్జి, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ చైర్మన్ కె.అనిత అన్నారు. బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ కోర్టులో యోగా గురువు షణ్ముఖచారి ఆధ్వర్యంలో యోగాసనాలు, ప్రాణాయామం, సూర్యనమస్కారాలు చేశారు. ఈ కార్యక్రమంలో కె.అనిత, న్యాయవాది, ఏ.శ్రీనివాస్, మహిళా హాస్టల్ వార్డెన్ గాయిత్రి, కోర్టు సూపరింటెండెంట్ జంగ శ్రీనివాస్, లీగల్ సర్వీస్,కోర్టు సిబ్బంది, కానిస్టేబుల్, విద్యార్థులు పాల్గొన్నారు.

**నర్సాపూర్ పట్టణంలో...**

**నర్సాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని నర్సాపూర్ పట్టణంలోని సాయికృష్ణా గార్డెన్‌లో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కయొషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పాల్గొన్నారు. జడ్‌పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఎంపిపి ఉపాధ్యక్షులు వెంకటనర్సింగరావు, పిఏసిఎస్ చైర్మన్ రాజుయాదవ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, బిక్షపతి, నాగేశ్, ఆంజనేయులుగౌడ్ పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఎమ్మెల్సీ

**మర్కుక్, జూన్ 21 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన యోగా కేంద్రంను బుధవారం డాక్టర్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని, పూర్వ కాలం నుండి యోగా ప్రసిద్ధి పొందిందని, ప్రతి ఒక్కరూ యోగా ఆసనాలు, ప్రాణాయామం చేయడం అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ భాస్కర్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మెరుగు శ్రీనివాస్, వైద్య సిబ్బంది, కొండపోచమ్మ డైరెక్టర్ రమేష్, కార్యదర్శి మౌన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి



జ్యోతిర్లింగాల దేవాలయంలో స్వామివారికి పూజలునిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

**పెద్దశంకరంపేట, జూన్ 21 ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా పెద్దశంకరంపేటలో బుధవారం ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ జంగం శ్రీనివాస్‌తో పాటు పలువురు నాయకులు పట్టణ శివారులోని తిరుమలాపూర్ ద్వాదశ జ్యోతిర్లింగాల దేవాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు అధ్యక్షుడు సురేష్‌గౌడ్ నాయకులు ఆర్యన్ సంతోష్‌కుమార్, పున్నయ్య, శంకర్‌గౌడ్, విట్టల్‌గౌడ్ పాల్గొన్నారు.

**అయ్యప్ప ఆలయంలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 21, ప్రభాతవార్త :**



అయ్యప్ప ఆలయంలో పూజలు చేస్తున్న పల్లె జితేందర్‌గౌడ్, తదితరులు

రామాయంపేట మున్సిపాలిటీలో బుధవారం మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆధ్మాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు దేవాలయాల్లో ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాన్ని చేపట్టారు. ముందుగా పట్టణ శివారులోని శ్రీ అయ్యప్ప దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం పట్టణంలోని మహంకాళి అమ్మవారి దేవాలయానికి చేరుకొని అక్కడ పూజలు నిర్వహించారు. అక్కడినుండి ముస్లింలతో కలిసి మసీదులో ప్రార్థనలు, క్రైస్తవులతో కలసి చర్చిలో ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఉమాదేవి, వైస్ చైర్మెన్ పుట్టి విజయలక్ష్మి యాదగిరి, కౌన్సిలర్‌లు గజవాడ నాగరాజు, బొర్ర అనిల్‌కుమార్, సుందర్‌సింగ్, మాజీ ఏఎంసీ చైర్మెన్ సరాఫ్ యాదగిరి, నాయకులు చింతల యాదగిరి, సరాఫ్ శ్యామ్, మర్కు దత్తు సాగర్, చంద్రపు కొండల్‌రెడ్డి, చింతల రాములు, మెప్మా ఆర్‌పి మర్కు లావణ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తి మండలంలో...**





ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

**వెల్దుర్తి, జూన్21 ప్రభాతవార్త:** దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా మానెపల్లి గ్రామంలోని దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవం సందర్భంగా సర్పంచి వెంకటలక్ష్మమ్మ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఏ ప్రభుత్వాలు చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధిని కాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు : ఎంపిడివో

**కొల్చారం, జూన్ 21 ప్రభాతవార్త:** రాష్ట్ర అభివృద్ధి కాంక్షిస్తూ సర్వమత ప్రార్థనలు చేసినట్లు ఎంపీడీవో గణేష్‌రెడ్డి తెలిపారు. దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా కొల్చారం గ్రామంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వ మత ప్రార్థనలు చేశారు. శివాలయంలో శివలింగానికి మురళీధర్‌శర్మ ఆధ్వర్యంలో పూజలు, అర్చనలు నిర్వహించిన అనంతరం మురళీధర్‌శర్మను శాలువాలతో సన్మానించారు. అలాగే జైన దేవాలయంలోని పార్శ్వనాథ స్వామికి పూజలు నిర్వహించారు. పూజారులను సన్మానించారు. అనంతరం జుమామసీద్‌లో ఇమామ్ ఇసాక్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మసీద్ ఇమామ్ ఇసాక్‌ను ఎంపీడీవో గణేష్‌రెడ్డి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు అంజయ్య, నగేష్, కరోబార్ వడ్ల ప్రభాకర్, మురళీధర్‌శర్మ, ఇసాక్, సాధక్ అలీ, మున్ను, యూసుబ్, మైబూబ్, ఖలీమ్, నసీరొద్దిన్, అబేద్ తదితరులు పాల్గొన్నారు.



జైన మందిరంలో పార్శ్వనాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎంపిడివో గణేష్‌రెడ్డి తదితరులు

## ఆర్థిక ఇబ్బందులతో ఆటోడ్రైవర్ ఆత్మహత్య

**నిజాంపేట, జూన్ 21, ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన నిజాంపేటలో బుధవారం ఉదయం జరిగింది. పోలీసు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం... మండల కేంద్రానికి చెందిన తిరునహరి శ్రీరాములు(55) వృత్తిరీత్యా ఆటో డ్రైవర్. చాలిచాలని జీతంతో ఆటోద్వారా ఆదాయం పొందలేక కొన్ని రోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు నిద్రించిన తర్వాత ఇంటి ఆవరణలో ప్లాస్టిక్ తాడుతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుమారుడు ఉదయ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.

**వేర్వేరు కారణాలతో మరో ముగ్గురు...**

**రామాయంపేట మున్సిపాలిటీ, జూన్ 21, ప్రభాతవార్త :**

వివిధ కారణాలతో రామాయంపేట మున్సిపాలిటీతోపాటు మండల పరిధిలోని అక్కన్నపేట గ్రామంలో ముగ్గురు వ్యక్తులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఎస్ఐ రంజిత్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... మంగళవారం రాత్రి గొలిపర్తి గ్రామానికి చెందిన ఎర్రం పరశురాములు(21) వ్యవసాయం చేసుకుంటూ జీవనం గడిపేవాడు. తల్లిదండ్రుల మధ్యగల గొడవల విషయంలో జీవితంపై విరక్తి చెంది, ఇంట్లోనే ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి నర్సింలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

**అక్కన్నపేటలో మరో వ్యక్తి...**

రామాయంపేట మండలం అక్కన్నపేటలో మంగళవారం రాత్రి గ్రామానికి చెందిన శాకని స్వామి(35) ఆర్థిక ఇబ్బందులతో దారం రమేష్‌కు చెందిన వ్యవసాయ భూమిలోగల పాకలో ప్లాస్టిక్ తాడుతో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి భార్య శాకాని శ్యామల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

**మరో ఘటనలో...**

అక్కన్నపేట గ్రామానికి చెందిన కొక్కు ఎల్లం (30) జీవితంపై విరక్తితో ఈనెల 12వ తేదీన మధ్యాహ్నం రెండు గంటల సమయంలో అక్కన్నపేటలోని పిఏసిఎస్ ఎదుట గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఇంటికి వెళ్లాడు. దీంతో కుటుంబ సభ్యులు అతడిని చికిత్స నిమిత్తం మెదక్‌లోని రష్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడని తెలిపారు. ఈ విషయంపై అతడి తండ్రి రవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టినట్లు ఎస్ఐ రంజిత్ తెలిపారు.

# ఘనంగా యోగా దినోత్సవం



రామాయంపేటలోయోగా చేస్తున్న విద్యార్థులు

**రామాయంపేట, జూన్ 21, ప్రభాతవార్త:** అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాస మహర్షి యోగా సొసైటీ ఆధ్వర్యంలో రామాయంపేటలో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా పట్టణంలోని కాలేజీలో యోగా గురువులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని యోగా విశిష్టతను తెలపడం జరిగింది. అనంతరం గురువులు పలు ఆసనాలు, సూర్య నమస్కారాలు ప్రదర్శించి యోగాపై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో వివేకానంద విద్యాలయం విద్యార్థులు ఆసనాలను ప్రదర్శించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా గురువులైన సత్యం, మద్దెల భరత్, ఇందూరి నరేష్‌గౌడలను పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. వ్యాస ఈ కార్యక్రమంలో మహర్షి యోగ సొసైటీ చైర్మెన్ ఏలేటి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మంజీరా విద్యాలయంలో...**

మంజీరా విద్యాలయంలో విద్యార్థులు యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. యోగా గురువు ప్రవీణ్ ఆధ్వర్యంలో యోగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. యోగా ప్రాముఖ్యతను ఉపాధ్యాయురాలు వాసవి విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం పాఠశాలలో విద్యార్థులు యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జితేందర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పుట్టి సురేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస్, రంజిత్, సుధాకర్, జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

**వెల్దుర్తిలో...**

**వెల్దుర్తి, జూన్21 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం యోగా దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు యోగా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా చేయడం ఆయురారోగ్యాలకు ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఎనగండ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో...**

**కొల్చారం, జూన్ 21 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఎనగండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ప్రధానోపాధ్యాయులు వెంకటరాజు విద్యార్థులతో యోగాసనాలు వేయించి యోగా ప్రాముఖ్యత వివరించారు. విద్యార్థి దశ నుండే దిన చర్యలో యోగాను అలవర్చుకుంటే మానసిక ప్రశాంతతో పాటు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

**మెదక్‌లో...**

**మెదక్ అర్బన్, జూన్ 21 ప్రభాతవార్త:** ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్‌లోని స్టేడియంలో శ్రీవశిష్ట యోగా కేంద్రం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా యోగా గురువు ఆకుల రవి ఆధ్వర్యంలో వివిధ రకాల యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి రోజు యోగా చేయడం వల్ల ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడపవచ్చున్నారు. కార్య క్రమంలో బీజేపీ నాయకులు కాశీనాథ్, రవీందర్‌రెడ్డి, సుభాష్ గౌడ్, కౌన్సిలర్లు సమీయోద్దీన్, యోగా కేంద్రం నిర్వాహకులు కూన రవి, దేవేందర్‌రెడ్డి, కరుణాకర్ పాల్గొన్నారు.



వెల్దుర్తిలో యోగా చేస్తున్న విద్యార్థులు



కొల్చారంలో యోగా చేస్తున్న విద్యార్థులు



మెదక్‌లో యోగా చేస్తున్న దృశ్యం



సంతోషిమాత దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

## రాష్ట్రంలో దేవాలయాలకు పూర్వవైభవం

**సిద్దిపేట రూరల్, జూన్ 21,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని శ్రీసంతోషి మాత దేవాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అధ్యాత్మిక దినోత్సవాన్ని ఆలయ చైర్మన్ మంకాల నవీన్‌కుమార్ దంపతులు, పాలక మండలి ఆధ్వర్యంలో బుధవారం శ్రీలక్ష్మీహోమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంకాల నవీన్‌కుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని అన్ని దేవాలయాలకు పూర్వవైభవం వస్తుందన్నారు. పూర్ణాహుతి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ దీప్తి నాగరాజు, కొమురవెల్లి అలయ డైరెక్టర్ గుండు శీను, అలయ ధర్మకర్తలు గాదగోని సత్యంగౌడ్, కాముని ప్రభాకర్, గరిపల్లి సువర్ణ, చకిలం అమర్, అలయ మాజీ చైర్మన్ కాచం కాశీనాథ్, ఎక్స్ అఫిషియా సభ్యులు మధుసూదన్‌శర్మ, అలయ అర్చకులు పొడిచేటి రామ కృష్ణ, సిబ్బంది శంకర్, వాసు, అర్చకులు పాండే, సాయి, సాయికృష్ణ, విజయ్, సొప్పదండి రాము, గందె మాధురి పాల్గొన్నారు. అనంతరం అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర ్భంగా యోగా గురువులకు సంతోషిమాత దేవాలయం పాలక మండలి అధ్వర్యంలో ఘనంగా సత్కరించారు.

## ఏఐఎస్‌బి 73వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**జిల్లా నేత గడిపె సుజిత్**



వాల్ పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

**హుస్నాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** అఖిల భారతీయ విద్యార్థి బ్లాక్ 73వ వార్షికోత్సవాలను జయ ప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు గడిపె సుజిత్ పిలుపునిచ్చారు. బుధవారం రోజున పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో వార్షికోత్సవాల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధాలతో పాటు 72 ఏండ్లుగా పోరాటాలు నిర్వహిస్తూ 73 ఏండ్లలో అడుగుపెడుతున్న నేపథ్యంలో సంఘం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఈ కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గుళ్ల సృజన్, అరుణ్, అజయ్, టింకు, అక్షయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## మాలల సమిష్టి హక్కుల కోసం పోరాటం



మాట్లాడుతున్న తుమ్మ శ్రీనివాస్

**జగదేవ్‌పూర్, జూన్ 21 (ప్రభాతవార్త):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు సమిష్టిగా హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందని మాల మహానాడు జాతీయ నాయకుడు తుమ్మ శ్రీనివాస్ అన్నారు. బుధవారం జగదేవ్‌పూర్‌లో మాల మహానాడు గ్రామ కమిటీ ఏర్పాటు కోసం గ్రామ మాలలతో సమావేశం నిర్వహించారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షునిగా ఐలయ్య, ప్రధాన కార్యదర్శిగా కనకరాములు, గౌరవ అధ్యక్షులుగా కనకనాగులు, ఉపాధ్యక్షులుగా నర్సింగరావు, మహేష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జిగా శేఖర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ కాలానుగుణంగా మాలలు మారాలని, హక్కుల కోసం పోరాటం చేయాలని సూచించారు. నేటి యువతకు అంబేద్కర్ చరిత్రను తెలియజేసి ఆయన ఆశయసాధనకు పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న దళితబంధులో మాలలకు సమాన వాటా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షుడు శివలింగం, సంఘం సలహాదారులు దోమ నర్సింలు, ఈశ్వర్, సభ్యులు జహంగీర్, యాదగిరి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీకి నష్టం చేస్తే ఉపేక్షించేది లేదు

**ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి**

**మిరుదొడ్డి, జూన్ 21, ప్రభాతవార్త :** పార్టీకి నష్టం చేస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదని ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులను హెచ్చరించినట్లు తెలిసింది. మిరుదొడ్డి మండలంలో బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత సక్షోభాలు (గ్రూపు రాజకీయాలు, ప్రజాప్రతినిధులు, మండల, గ్రామశాఖలతోపాటు నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయలేమితో పార్టీకి నష్టం జరుగుతున్నట్లు ఎంపి ప్రభాకర్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. ప్రభుత్వం చేపడుతున్న అధికార కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాల విషయంలో సరైన సమాచారం ఇవ్వడం లేదంటూ పార్టీ శ్రేణులు ఎంపివద్ద గోడు వెళ్లబోసుకున్నట్లు తెలిసింది. ప్రస్తుతం జిల్లా పార్టీ అధ్యక్షులుగా ఉన్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఈ విషయంపై సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల జరిగిన ఒక సంఘటనపై మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, ఎంపి వద్దకు వెళ్లగా స్థానిక ప్రజాప్రతినిధులు నేతల తీరు మార్చుకోవాలని వ్యక్తిగత పోకడలకు పోయి పార్టీకి నష్టం కలిగించే చర్యలు చేపడితే ఉపేక్షించేది లేదని నేతలకు హితోపదేశం చేసినట్లు సమాచారం. ఏవైనా అభివృద్ధి పనులు నిధులు మంజూరు పెండింగ్ బిల్లులు పార్టీలోని అంతర్గత సమస్యలు ఉంటే తనకు నేరుగా విన్నవించాలని దానికి కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిసింది. నియోజకవర్గంలో ప్రజాప్రతినిధులు కేడర్‌తో పార్టీ బలంగా ఉందని రాబోయే ఎన్నికలలో రాష్ట్రంలో రాబోయేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని దుబ్బాకలో గెలిచేది బిఆర్ఎస్‌నని తెలిపినట్లు సమాచారం . పార్టీ శ్రేణులు క్రమశిక్షణతో పని చేయాలని అదేశించినట్లు తెలిసింది.

## నాచగిరి దేవాలయ యూట్యూబ్ ఛానల్ ప్రారంభం

**వర్గల్, జూన్ 21 (ప్రభాతవార్త):** దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వర్గల్ మండలం నాచగిరి దేవాలయంలో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించడం జరిగింది. అనంతరం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి నాచారం గుట్ట ఆలయ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించారు. అనంతరం పలువురు దాతలను స్వామివారి జ్ఞాపికలను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గడా అధికారి ముత్యంరెడ్డి, గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వర్గల్ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు జాలిగామ వెంకటేష్‌గౌడ్, నాచారం మాజీ సర్పంచ్ పూదరి యాదగిరిగౌడ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



దాతలను సన్మానిస్తున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి



ములుగులో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



మహిళా డిగ్రీ కళాశాలలో యోగా చేస్తున్న విద్యార్థినిలు

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

**ములుగు, జూన్ 21 (ప్రభాతవార్త):**

మండల కేంద్రంలోని శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయంతోపాటు మండల పరిధిలోని క్షీరసాగర్ గ్రామంలోగల హంస హోమియోపతి కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హోమియోపతి మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాద్ హాజరై ప్రారంభించగా విద్యార్థులు పలు యోగాసనాలు వేశారు. శ్రీకొండా లక్ష్మణ్ ఉద్యానవన విశ్వవిద్యాలయంలో కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, సిబ్బంది డాక్టర్ సతీష్, ఉమేష్, చందన, పూజ, వంశీకృష్ణ పాల్గొనగా హంస హోమియోపతి కళాశాల కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఉమేష్, డాక్టర్ పద్మజ, కళాశాల ప్రిన్సిపాల్ నూరుస్ సహేరాఖాన్, డాక్టర్ శ్రీనివాస్ బాబు కత్తి, సంతోష్‌కిరణ్, లక్ష్మీప్రసాద్, అవినాష్, మస్తాన్, శ్రావణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యోగాతో శారీరకంగా, మానసికంగా బలవంతులవుతారని పేర్కొన్నారు.

**మహిళా డిగ్రీ కళాశాలలో...**

**గజ్వేల్, జూన్ 21 (ప్రభాతవార్త):**

గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రిన్సిపాల్ ఉమాశశి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు దైనందిన జీవితంలో విద్య, ఉద్యోగం, ఆర్థిక, కుటుంబ సమస్యలతో సతమతమవుతున్నారని, యోగా చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మంజుల, అధ్యాపకులు సౌజన్య, ఉమారాణి, శ్రీలత, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ సరస్వతి విద్యామందిర్‌లో...**

గజ్వేల్ పట్టణంలోని శ్రీసరస్వతి విద్యా మందిర్‌లో బుధవారం స్వాభిమాన్ సంస్థ, పతంజలి యోగా సమితి, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక, గజ్వేల్ ఎసిపి రమేష్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, జెడ్‌పిటిసి మల్లేశంలు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచీకరణ కారణంగా జీవనశైలి మారుతున్న నేపథ్యంలో శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు యోగా ఓ అద్భుతమైన సాధనమన్నారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ దైనందిన జీవితంలో భాగంగా మార్చుకుని ఆనందంగా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో భారత్ స్వాభిమాన్ సంస్థ పతంజలి యోగా సమితి బాధ్యులు డాక్టర్ నరేష్‌బాబు, జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యులు జాతీయ యువజన అవార్డు గ్రహీత దేశబోయిని నర్సింలు, పాఠశాల కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీధర్, సభ్యులు సంజయ్‌గుప్త, దొంతి రమేష్, బాషెట్టి విష్ణు, ప్రధానాచార్యులు హరిణ, పతంజలి యోగా సమితి జిల్లా అధ్యక్షుడు రంగాచార్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలకు రూ. 10 వేల విరాళం

**హుస్నాబాద్, జూన్ 21,ప్రభాతవార్త :** మండలంలోని పందిల్ల గ్రామ ప్రాథమిక పాఠశాల నిర్వహణ కర్చుల నిమిత్తం హైదరాబాద్‌కు చెందిన అత్తిపల్లి పురుషోత్తంయ శోభారాణి దంపతులు విరాళం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుమారుడు శ్రీరామ్ చరణ్ పుట్టిన రోజున సందర్భంగా విరాళం అరాళం అందించినట్లు తెలిపారు. అంతేకాకుండా పందిల్ల గ్రామానికి చెందిన బొమ్మగాని రజిత సంపత్‌లు తమ కొడుకు లోకేష్ జ్ఞాపకార్థం రూ 2వేలు, వేముల సుజాతశ్రీనివాస్‌లు దంపతులు రూ 2వేలు అందజేశారని పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ నార్లపురం రమేష్ తెలిపారు. ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌తో పాటు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు విరాళం అందించిన వారిని ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ అభినందించారు.

## విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ

**మర్కుక్, జూన్ 21 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం సర్పంచ్ భాస్కర్, బిఆర్ఎస్ నాయకుడు మల్లేశంలు ప్రిన్సిపాల్ లక్ష్మితో కలిసి విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం హయాంలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించారని తెలిపారు. పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు రెండు జతల దుస్తులు, సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్యాబోధన అందిస్తున్న ప్రభుత్వం కేవలం కెసిఆర్ ప్రభుత్వమే అని కొనియాడారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బాగాంధీ విద్యాలయ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా చదువుల పండగ

**నర్సాపూర్, జూన్ 21, ప్రభాతవార్త:**

దశాబ్ది ఉత్సవాలను పురస్కరించు కొని మండల పరిధిలోని పెద్దచింతకుంట గ్రామ పాఠశాలలో సర్పంచ్ గుండె శివకుమార్ ఆధ్వర్యంలో విద్యాదినోత్సంలో భాగంగ చదువుల పండ గను ఘనంగా జరుపుకన్నారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో నూతనంగా డిజిటల్ కంప్యూటర్స్‌ను సర్పంచ్ గుండె శివకుమార్ ప్రారంభించారు. అనంతరం శివకుమార్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు మండలంలోనే ప్రథమంగా రావడం గొప్ప విషయమని అన్నారు. మొదటి స్థానం, రెండవ స్థానం వచ్చిన విద్యార్థులకు షీల్డ్‌లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. కాగా పాఠశాలల అభివృద్ధి కోసం సిఎం కెసిఆర్ మనఊరు మన బడి కార్యక్రమాన్ని చేపట్టాడని తెలిపారు. కాగా పాఠశాలల అభివృద్ధి కోసం తన వంతు సహకారం అందిస్తానని సర్పంచ్ గుండెశివకుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, బాలమణి, ఉప సర్పంచ్ కడారి నాగరాజు, వార్డు సభ్యులు ప్రసాద్, మల్లాగౌడ్, వాణి, కార్యదర్శి శాహెనా సుల్తానా, ఉపాధ్యాయ బృందం, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు షీల్డ్‌లను బహూకరిస్తున్న సర్పంచ్ గుండెశివకుమార్ తదితరులు



కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి

## కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల భవనం ప్రారంభం

**నర్సాపూర్, జూన్ 21.ప్రభాతవార్త:** మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి గ్రామ శివారులోగల కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చేతుల మీదుగా నూతన కళాశాల భవనాన్ని ప్రారంభించారు. కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని నిర్మించేందుకు గాను కోటి 30 లక్షల నిధులు వ్యయం చేసి నిర్మించామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ జూనియర్ కళాశాలకు భవనం లేక విద్యార్థులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ఇందుకు స్పందించిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహకారంతో ఈ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. దీంతో ఈ భవనం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈమేరకు ఈ నూతన భవనాన్ని విద్యార్థులు అందరు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించి ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులై ఉన్నత చదువులు చదివి జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులిమామిడి శ్యామల లక్ష్మణ్‌గౌడ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు జితేందర్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బోగ చంద్రశేఖర్, నాయకులు లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి

**వర్గల్, జూన్ 21 (ప్రభాతవార్త):** ప్రభుత్వ బడులలో విద్యనభ్యసించే పేద విద్యార్థులను ఆదుకోవడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని హైద్రాబాద్‌కు చెందిన దాతలు మల్లికార్జున్, రవికుమార్‌లు పేర్కొన్నారు. వర్గల్ మండలం శేరిపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బుధవారం స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ప్రభుత్వం అందించే సదుపాయాల తో పాటు దాతలు అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. తాము సంపాదించిన దానిలో కొంత సమాజ సేవకు వినియోగించడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గ్రేసిలిల్లీ, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌గుప్త పాల్గొన్నారు.

## ఎన్ఎఫ్‌సీనగర్ కేవీలో యోగా దినోత్సవం

**ఘట్‌కేసర్, జూన్ 21, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లోని కేంద్రీయ విద్యాలయలో బుధవారం అంతర్జాతీయ యోగ దినోత్సవం నిర్వహించారు. ఉదయం ప్రార్ధణ సమయంలో 30 మంది ఉపాధ్యాయులు, 750 మంది విద్యార్థులు, 50 మంది తల్లిదండ్రులు పాల్గొని యోగసనాలను చేశారు. యోగాపై విద్యార్థుల ప్రసంగాలు చేయడంతో పాటు పలు యోగ అసనాలను సాధన చేయించారు. అర్ధ చక్రాసనం, తడాసనం, వ్రిక్షాసనం, త్రికోణాసనం, పద హసనం, వజ్రాసనం, భుజంగాసనం, శశాసనం, పద హసనం సాధన చేయించారు. ఇంచార్జ్ ప్రిన్సిపల్ విక్టర్ఎమ్మానుల్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం కల్గుతుందని తెలిపారు. మొదటి తరగతి విద్యార్థులు కె.రాజేంద్రప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించగా మహేందర్‌సింగ్, శ్రీనులు యోగపై అవగాహన కల్పించారు.

# రేకులకుంట మల్లన్న ఆలయ పునర్ నిర్మాణం చేపడతాం

**మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి**

**దుబ్బాక, జూన్ 21, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయాన్ని పున:నిర్మాణం చేపడతామని, కొమురవెల్లి మల్లన్న దేవాలయం వలే ఈ దేవాలయాన్ని అభివృద్ధి చేస్తామని మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తెలంగాణ దాశాబ్ది ఉత్సావంలో భాగంగా ఆధ్యాత్మిక దినోత్సవ ప్రత్యేక పూజల సందర్భంగా బుధవారం దుబ్బాక పట్టణ పరిధిలోని మల్లాయిపల్లి వార్డులో శ్రీ రేకులకుంట మల్లికార్జున స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకుని, మల్లన్న, ఎల్లమ్మ పట్నాలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపి మాట్లాడుతూ వచ్చే యాడాదిలోగా ఆలయ పున: నిర్మాణం చేపట్టె దిశగా ప్రభుత్వం ప్రణాళికలను సిద్ధం చేస్తుందన్నారు. నిర్మాణానికి సంబంధించిన మాస్టర్ ప్లాన్ రూపుదిద్దుకుంటుందని, అనుమతుల కోసం ప్రతిపాదించిన నివేదికను ఢిల్లీకి పంపించడం జరిగిందన్నారు. సకాలంలో వర్షలు కురిసి రైతులు సిరి సంపదలతో తూలతూగాలన్నారు. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావాలని మల్లన్న స్వామిని వేడుకోవాడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ రొట్టె రమేష్, మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనితభూంరెడ్డి, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, ఎంపిడిఓ భాస్కర శర్మ, రాజక్కపేట సర్పంచ్ పెరుగు పద్మపర్వాతాలు, ఎంపిటిసి మమతరాధమనోహర్ రెడ్డి, మెదటి వార్డు కౌన్సిలర్ నిమ్మ రజిత, ఒగ్గు పూజారులు, బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు. రాజక్కపేట ప్రభుత్వ పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంపి ప్రభాకర్ రెడ్డి ....

దుబ్బాక మండల పరిధిలోని రాజక్కపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను మెదక్ ఎంపి, జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థుల బాగోగులు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో ఉపాధ్యయుల పనితీరును, విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యలను అడిగి తెలుసుకున్నారు.



మల్లన్న స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ఎంపి



మాట్లాడుతున్న శ్రవణ్‌కుమార్‌రెడ్డి

**కర్ణాటకలో వచ్చిన ఫలితాలే**

## తెలంగాణలో పునరావృతం అవుతాయి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు శ్రవణ్‌కుమార్‌రెడ్డి**

**మిరుదొడ్డి, జూన్ 21, ప్రభాతవార్త :** కర్ణాటకలో వచ్చిన ఫలితాలో తెలంగాణలో పునరావృతం అవుతాయని టిపిసిసి ఉపాధ్యక్షులు పి.శ్రవణ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమంలో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుచేయడంలో వైఫల్యం చెందిందని ఆరోపించారు. నీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చి 9 ఏళ్లు గడిచినా ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. ఎన్నికలకు ముందు దళిత సిఎం, నిరుపేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు, రుణమాఫీ, నిరుద్యోగ భృతిలాంటి హామీలు సిఎం కెసిఆర్ ఇచ్చినవాటిని అమలుపరచకతుంగలో తొక్కి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు. బిఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్దంగా ఉన్నారని తెలిపారు. కర్ణాటకలో వచ్చిన ఫలితాలు తెలంగాణలో వస్తాయన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి తీరుతుందన్నారు.

**బాధిత కుటుంబానికి పరామర్శ**

లింగపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జోగారి భాస్కర్ అత్తమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ నాయకులు శ్రవణ్ కుమార్‌రెడ్డి పరామర్శించారు. అయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు చెన్నె భూపాల్‌గౌడ్, సంజీవరెడ్డి, ఎదుల్ భాస్కర్, సాయి పాల్గొన్నారు.

## ముర్రిముచ్చాలలో రైతులకు అవగాహన సదస్సు



జీవన ఎరువుల వినియోగంపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జూన్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మర్రిముచ్చాలా గ్రామంలో బుధవారం పచ్చిరొట్టె, ఎరువుల సాగు, భాస్వరం కరిగించు జీవన ఎరువుల వినియోగం(పిఎస్‌బి)పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్త డాక్టర్ శ్రీదేవి మాట్లాడుతూ భూమిలో ఉన్న నిల్వ ఉన్న భాస్వరం మొక్కలకు అందుబాటులోకి రావాలంటే పిఎస్‌బి వాడాలని దాని వలన పంటకు వేసే డిఎపి వేయకుండా అదా చేయవచ్చునని తెలిపారు. పిఎస్‌బితో విత్తనం శుద్ధీ చేసుకోవచ్చునని తెలిపారు. 100 కిలలో పశువుల పేడలో 2 కిలలో పిఎస్‌బి కలిపి వారం పది రోజుల తర్వాత ప్రధాన పొలంలో చల్లుకోవాలన్నారు. వరి పంట, మొగి పురుగు(కాండం తొలుచు పురుగు) యాజమాన్య పద్దతులపై చర్చించారు. ఈ పురుగు నివారణకు నారుమడిలో 15-20 రోజుల సమయంలో కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు 800 గ్రాములు చల్లుకోవాలన్నారు. పొలంలో నాటు వేసిన 20 రోజుల తర్వాత ఒక ఎకరా పొలానికి 8 కిలలో కార్బోఫ్యూరాన్ 3 జీ గుళికలు చల్లుకోవాలన్నారు. చేర్యాల ఎడిఎ రాధిక, పిఎసిఎస్ చైర్మన్ కిష్టారెడ్డి, ఎఒ నరేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనలో జయశంకర్ కృషి మరువలేనిది



జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**బెజ్జంకి, జూన్ 21, ప్రభాతవార్త :** ప్రొ॥ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో అయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రత్నాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో ఆయన చేసిన కృషి మరవలేనిదన్నారు. దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం స్వర్గీయ జయశంకర్‌ను విస్మరించడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు శానగొండ శ్రవణ్, రొడ్డ మల్లేశం, బోనగిరి రాజేందర్, బాబు, కుమార్, కోటి, ఐలయ్య పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

**మిరుదొడ్డి, జూన్ 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అల్వాల గ్రామానికి చెందిన సుజాత కొద్ది రోజుల క్రితం తన భర్త రామకృష్ణతో బైక్‌పై వెళ్తూ ప్రమాదవశాత్తు కింద పడి మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బుధవారం దుబ్బాక నియోజకవర్గం బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి పరామర్శించి అర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సంఘటన జరగడం దురదృష్టకరమని బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. అయన వెంట పార్టీ నాయకులు బాబు, కుమ్మరి మల్లయ్య, మధు, బొమ్మ వెంకట్, పత్తి రాజు, స్వామి, బాల్‌రెడ్డి, కిష్టయ్య, ప్రభాకర్, అంబటి శ్రీను తదితరులు ఉన్నారు.

## కల్తీ మద్యం షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** కల్తీ మద్యం షాపులపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్‌టిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ మల్లిఖార్జునరెడ్డి డిమాండ్ చేశారు. బుదవారం రోజున ఆయన మాట్లాడుతూ మద్యం షాప్‌ల యాజమాన్యం సిండికేట్‌గా ఏర్పడి కల్తీ మద్యాన్ని తయారు చేసి విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చలగాటంఆడుతున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యం వ్యాపారంలో అధికార పార్టీ నాయకులే ఎక్కువగా ఉన్నారని అందుకే ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం కల్తీమద్యంపై ఎక్సైజ్ అధికారులతో దాడులు నిర్వహించి కల్తీకిపాల్పడుతున్నవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కల్తీ మద్యం విక్రయిస్తున్న రెస్టారెంట్‌ను సీజ్ చేయాలి

**-ఏఐఎఫ్‌బి నియోజకవర్గ కన్వీనర్ రవీందర్‌గౌడ్**

**హుస్నాబాద్, జూన్ 21, ప్రభాతవార్త :** పట్టణంలో కల్తీ మద్యం విక్రయిస్తున్న జగదాంబ బార్ అండ్ రెస్టారెంట్‌ను వెంటనే సీజ్ చేయాలని ఆల్ ఇండియా పార్వడ్ బ్లాక్ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మంగళవారం ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన మద్యం పరిక్షల్లో బారులో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని ఒక వ్యక్తిపై కేసు కూడా నమోదు చేసినట్లు తెలిపారు. ఇదే బార్‌లో గత సంవత్సరం సైతం ఫుడ్ ఇన్స్‌పెక్టర్ తనిఖీలు నిర్వహించగా కల్తీ ఆహారంతో పాటు కుల్లిపోయిన చికెన్ దొరకడంతో రూ 5వేల జరిమానా విధించిన విషయాన్ని గుర్తు చేశారు. ఇలా కల్తీ మద్యం విక్రయించడంతో పాటు కల్తీ ఆహారం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో జలగాటం ఆడుతున్న బార్ అనుమతులు రద్దు చేసి సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.

## రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలి

**జగదేవ్‌పూర్, జూన్ 21 (ప్రభాతవార్త):** మండలంలోని రైతులు కొత్తగా భూమి రిజిస్ట్రేషన్ చేసుకొని ఈనెల 16వ తేదీ వరకు పట్టా పాస్‌బుక్కులు పొందిన రైతులందరూ 2023-24 సంవత్సరం రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు రైతుబంధు కోసం పట్టాదారు పాస్ బుక్కు, నకల్‌కాపీ, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ కాపీలను జతపరిచి ఫారం నింపి ఆయాగ్రామాల విస్తరణాధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.



నూతన బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

## నూతన బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే

### తీరిన ముప్పారం గ్రామ ప్రజల కోరిక

**అల్లాదుర్గం, జూన్21 ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం ముప్పారం గ్రామ ప్రజల 20 ఏండ్ల చిరకాల కోరిక నేడు నెరవేరింది. ఎప్పుడో 20 ఏండ్ల క్రింద తమ గ్రామానికి వచ్చే బస్సు రాకపోకలను నిలిపివేశారు. కాగా గ్రామస్థుల నిరంతర కృ షికి తోడు స్థానిక ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ చొరవతో బుధవారం నూతన బస్సును ప్రారంభించడంతో బస్సు ప్రయాణం మొదలైంది. బస్సు తమ గ్రామానికి రాకపోవడంతో సుమారు 5 కిలోమీటర్లు బొడ్మట్‌పల్లి వచ్చి బస్సు ఎకాల్సి ఉండటంలో గ్రామస్థులు అనుని త్యం అవస్థలు పడుతుం డగా విద్యార్థులకు విద్యకు దూరమ వుతున్నారే విషయాన్ని గ్రామ పెద్దలు అంబదాస్ గ్రహించి గ్రామ ప్రజల సమక్షంలో అందరూ కలిసి ఐక్య మత్యంతో సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్‌కు ఫిర్యాదుల ద్వారా నూతన బస్సు కోసం ఎన్నోసార్లు అర్జీలు పెట్టుకున్నారు. గ్రామ దాతల సహకారంతో గ్రామా నికి నూతన బస్సు సౌకర్యం కల్పించడంతో విద్యార్థులు, గ్రామస్థుల ముఖంలో చిరునవ్వు వెల్లివెత్తింది. ముప్పారం నుండి జోగిపేట మీదుగా సంగారెడ్డి వరకు బస్సు సౌకర్యం ఉంటుంది. ఈ సౌకర్యాన్ని విద్యార్థులు వినియోగించుకొని ఉన్నత ఉద్యోగాలు సాధించాలని వారు ఆకాంక్షించారు. గ్రామానికి బస్సు సౌకర్యం అహర్నిషలు కృషి చేసి గ్రామ దాత అంబదాస్, గ్రామ పెద్దలకు ప్రజలు ప్రత్యేక ధన్యవా దాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిపో మేనేజర్ ఉపేందర్, పల్లె వెలుగు సూపర్‌వైజర్ శివశంకర్, సొసైటీ చైర్మన్ దుర్గారెడ్డి, మాజీ ఎంపీపీ కాశీనాథ్, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు పి. నర్సింలు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి, సర్పంచి సుభాష్, ఉప సర్పంచి యాదుల్, ఎంపీటీసీ దశరథ్, సర్పంచులు రాజు, సుభాష్ పాల్గొన్నారు.

## పంతులును పంపండి.. విద్యార్థులను అడ్మిషన్ చేస్తాం

### -మల్లారెడ్డిపేట గ్రామ సర్పంచ్ తీర్మానం



గ్రామ సర్పంచ్‌తో కలిసి గ్రామస్థులు తీర్మానం చేస్తున్న దృశ్యం

**మునిపల్లి, జూన్ 21, ప్రభాతవార్త:** పాఠశాలకు అంకిత భావం కల్గిన ఉపా ధ్యాయుడిని నియమిస్తే తమ చిన్నారులను ఇతర గ్రామాలకు పంపకుండా గ్రామంలోని పాఠశాలకే విద్యను అందుకునేందుకు పంపుతామని గ్రామ సర్పంచ్ ఎన్ శివజ్యోతి అధ్యక్షతన గ్రామస్థులు తీర్మానం చేశారు. గ్రామంలోని పాఠశాలకు డిప్యూటేషన్‌పై ఉపాధ్యాయుడిని నియమించడంతో సదరు ఉపాధ్యాయుడు విధులకు సక్రమంగా హాజరుకాలేకపోవడంతో తెలంగాణ వ్యాప్తంగా విద్య దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకుంటున్న రోజు (మంగళవారం) గ్రామస్థులు పాఠశాల ఆవరణలో నిరసన కార్యక్రమం నిర్వహించిన విషయం పాఠకులకు విధితమే. బుధవారం గ్రామ సర్పంచ్ గ్రామస్థులతో కలిసి తీర్మానం చేసి లిఖిత పూర్వకంగా మండల విద్యాధికారికి అందచేశారు. గ్రామంలోని పాఠశాలకు రెగ్యూలర్ ఉపాధ్యాయుడిని నియమించాలని, గ్రామం నుంచి ఇతర గ్రామం (మల్లికా ర్జునపల్లి) పాఠశాలకు వెళుతున్న విద్యార్థులందరిని తిరిగి గ్రామంలోని పాఠశాలలో చేర్పిస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలు దిగజారకుండా ఉపాధ్యాయుడిని నియమించాలని గ్రామస్థులు సుధాకర్, అశోక్, గంగారాం, శంకర్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సంగయ్య, రాంచదర్ వినతి చేశారు.

## నిర్మించిన మూడు నెలలకే ధ్వంసమైన పిఎం గ్రామీణ సడక్ యోజన పథకం రోడ్డు



ధ్వంసమైన రోడ్డు

**అల్లాదుర్గం, జూన్21 ప్రభాతవార్త:** కోట్లాది రూపాయలతో నిర్మించిన రోడ్లు కాంట్రాక్టర్ల చేతి వాటం, అధికారుల నిర్లక్ష్యం వల్ల నాణ్యత లేకుం డా రోడ్డు పనులు చేపట్టడంతో మూడు నెలలకే రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. మెద క్ జిల్లా అల్లాదుర్గం మండలం బహిరన్‌దిబ్బ గ్రామం నుండి ముస్లాపూర్ గ్రామం వరకు ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద 3 కోట్ల 44 లక్షలతో రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరయ్యా యి. కాంట్రాక్టర్ ఈ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేసి మూడు నెలలు కావస్తుండగా అక్కడక్కడా రోడ్డు ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా మారిందని బహిర న్‌దిబ్బ, ముస్లాపూర్ గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నా రు. 3 కోట్ల 44 లక్షల నిధులతో మంజూరైన ఈ రోడ్డు నిర్మాణంతో తమకు సౌకర్యంగా ఉంటుందని ఆ యా గ్రామాల ప్రజలు ఎంతో సంతోషించారు. కాగా నిర్మాణం చేపట్టిన మూడు నెలలకే రోడ్డంతా నాణ్యతా లోపం వల్ల ధ్వంసమై రాకపోకలకు ఇబ్బందిగా తయా రైందని ఆరోపిస్తున్నారు. ఎన్నో ఏళ్ల కింద చేపట్టిన విధంగా రోడ్డు తయారైందని పలువురు పలు రకా లుగా విమర్శలు చేస్తున్నారు. ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నప్పుడు ఉన్నతాధికారుల పర్యవేక్షణ కరువవుడంతో నాణ్యత లేకుండా చేపట్టడంతో ఈ రోడ్డు మధ్య మధ్యలో ధ్వంసమైనట్లు బహిరన్‌దిబ్బ గ్రామస్థులు తెలిపారు. కనీసం మూడు నాలుగు సం వత్సరాల వరకైనా ఉండాల్సిన రోడ్డు మూడు నెలలకే ఇలా ధ్వంసమవ్వడం ఏమిటని పలువురు అధికారుల పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మా ణం చేపడుతుంటే కాంట్రాక్టర్లు, అధికారులు నిర్మాణ పనులు చేపట్టే సమయంలో సంబంధిత అధికారులు పనులను పర్యవేక్షించకపోవడంతో కాంట్రాక్టర్లు ఇదే అదునుగా భావించి పనుల్లో నాణ్యత లోపించడ వల్లే ఈ రోడ్డు తయారైందని పలువురు పలు రకాలుగా ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్న తాధికారులు ఈ రోడ్డు నిర్మాణంలో జరిగిన నాణ్యత లోపాన్ని గుర్తించి పూర్తి స్థాయిలో విచారణ జరిపించి బీటీ రోడ్డును వెంటనే బాగు చేయించి సౌకర్యం కల్పిం చాలని బహిరన్‌దిబ్బ, ముస్లాపూర్ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరా బంద్ : ఏఈ అశోక్‌రెడ్డి

**నాగల్‌గిద్ద, జూన్ 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముక్తాపూర్, కరసుగుత్తి 33 లెవక్ కెవి నుంచి ఆయా గ్రామాలకు సరఫరా అయ్యే విద్యుత్ సరపరాలో గురువారం అంతరాయం ఉంటుందని విద్యుత్ ఏఈ అశోక్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు, అందుకు విద్యుత్ వినియోగదారులు విద్యుత్ అధికారులు, సిబ్బందికి సహకరించాలని అశోక్‌రెడ్డి వినతి చేశారు.

## వీరశైవులకు కులవృత్తుల సహాయం అందించాలి

**సదాశివపేట, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం బిసి కులవృత్తుల వారికి అమలు చేస్తున్న ఆర్థిక సహాయం వీరశైవ లింగాయత్ (బిసిడి)లకు వర్తింపచేయాలని సంగారెడ్డి జిల్లా వీరశైవ లింగాయత్ సమాజం ప్రధాన కార్యదర్శి అమ్మిశెట్టి జయప్రకాశ్, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుల ఇప్పపల్లి నర్సింలు, జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌లు డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు



రేవణ సిద్దేశ్వర స్వామి ఆయలంలో పూజలు నిర్వహిస్తున్న దృశ్యం



పాత కంది మజీదులో ప్రార్థనలు చేస్తున్న మైనార్టీల ముస్లింల దృశ్యం



తారా కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# సిఎం కెసిఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి

## సంగారెడ్డిలో ఘనంగా ఆధ్యాత్మిక దినోత్సవం

**జహీరాబాద్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, చర్చిలు, మజీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జహీరాబాద్ పట్టణంలోని బాగారెడ్డిపల్లి మెథడిస్ట్ చర్చి, స్టేషన్ మజీదు, ఝరాసంగలోని శ్రీకేతకి సంగమేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమ కోసం చర్యలు తీసుకుంటున్నారని కొనియాడారు. రాష్ట్రంలోని దేవాలయాలు, చర్చిలు, మజీదుల అభివృద్ధికి చేయుత అందచేస్తున్నట్లు గుర్తు చేశారు.

**క్యాంప్ కార్యాలయంలో జయశంకర్‌కు నివాళులు**

ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. జయశంకర్ చిత్ర పటానికి పూజాల కార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించారు. ఆయా కార్యక్రమాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జయదేవ్, ఉమాకాంత్‌పాటిల్, గుండప్ప, రామకృష్ణారెడ్డి, విజయ్‌కుమార్, మంకాల్ సుభాష్, అల్లాడి నర్సింలు, మురళిక్రిష్ణగౌడ్, సయ్యద్ మోహియోద్దిన్, నీల వెంకటేశం, మచ్చేందర్, బొగ్గుల సంగమేశ్వర్, సురేందర్‌రెడ్డి, జగదీశ్వర్, బండి మోహన్, అక్బర్, బంగారు సురేష్ వైజ్యనాథ్, గోవర్ధన్‌రెడ్డి, నరసింహారెడ్డి, ఇజ్రాయిల్ బాబి, రామచందర్, మహమ్మద్ అలి, జాకీర్, గోరేమియా సికెందర్, సంజీవ్, సంగన్న, శివప్ప, సత్యం ముదిరాజ్, రవి, లవన్, టకుమట్ల గణేష్, కలం చంద్రయ్య, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

**రేవణ సిద్దేశ్వర ఆలయంలో..**

**ఝరాసంగం, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని ఈదులపల్లి గ్రామంలోని శ్రీ జగద్గురు రేవణ సిద్దేశ్వర స్వామి ఆలయంలో గ్రామ సర్పంచ్ బసవరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బసవరాజ్‌పాటిల్, ఉప సర్పంచ్ ఏసయ్య, ఎంపిటిసి సభ్యులు శంకర్‌పాటిల్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాచయ్యస్వామి, గ్రామ కమిటి అధ్యక్షులు పండరినాథ్, పంచాయితీ కార్యదర్శి అశోక్‌కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ మౌలానా, గ్రామస్థులు నాగేష్‌పాటిల్, హనుమంత్‌రెడ్డి, నరసింహారెడ్డి, నరసింహులు, ఆలయ అర్చకులు రేవణ సిద్దయ్యస్వామి తదితరులు పాల్గొన్నారు.

**కంది మండలకేంద్రంలో..**

**కంది, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాలను మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రజలు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు, మజీదు, చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఆయా గ్రామాలు బుధవారం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో మారుమ్రోగాయి. మండల కేంద్రమైన కంది (పాత కంది)లోని ఈ జామియా మజీదులో అధికారులు, పాలకులు, నాయకులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఓ కోట్ల విశ్వప్రసాద్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, సంగారెడ్డి మార్కెట్ కమి టి వైస్ చైర్మన్ ఖాజా ఖాన్, కంది సర్పంచ్ విమల వీరేశం, పంచాయితీ కార్యదర్శి విద్యాధర్‌గౌడ్, నాయకు లు, ప్రజాప్రతినిధులు ఖాజాఖాన్, లక్ష్మన్ గౌడ్, ఖరీంఖా న్, మజీద్ కమిటి బాధ్యులు ముఫ్తి హాఫీజ్ ఫయాజ్, నీమాయత్ ఖాన్, యండి శరీఫ్, జాఫర్, ఫతు పాల్గొన్నారు.

**నల్లపోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**మనూర్, జూన్ 21, ప్రభాతవార్త:** తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని బోరంచ గ్రామంలోని నల్ల పోచమ్మ ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయంలో భజనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు పండి, ఆలయ ప్రధాన అర్చకులు శ్రీకాంత్‌స్వామి, సిద్దస్వామి, నాగయ్యస్వామి, శ్రీకాంత్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, శేఖర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

**తారా కళాశాలలో ..**

**సంగారెడ్డి టౌన్, జూన్ 21, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఎ)లో ఎన్ఎస్ఎస్ యూనిట్, ఎన్‌సిసి, ఫిజికల్ ఎడ్యూకేషన్ విభాగాల ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని, ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతిని జరుపుకున్నారు. జయశంకర్ చిత్ర పటానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి ఘన నివాళులు అర్పించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది కళాశాల ఆవరణలో యోగాసనాలు వేశారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు కోసం చేసిన త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ప్రతి నిత్యం కొంత సమయాన్ని యో గా కోసం కేటాయించాలని, యోగతో కలిగే ఆరోగ్య ప్రయోజనాలపై వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎస్ఎస్ రత్నప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశం, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ జగదీ శ్వర్, డాక్టర్ అభిజిత్, డాక్టర్ పద్మజ, డాక్టర్ సిద్దులు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అశ్విని‌రెడ్డి, ఎన్‌సిసి అధికారి డాక్టర్ మనోజ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

